కొత్త కోడలు ఇంట్లో అడుగు పెట్టిన వేళా విశేషం ఏమిటో కాని, నిక్షేపం లాంటి ఆవు, తెల్లవారగానే కళకళలాడుతూ దర్శన మిచ్చే గోమాత, పై లోకాలకు పోయింది. నరుడిదృష్టి సోకితే నాపరాళ్ళు పగుల్తాయంటారు ఇదేకాబోలు."

అపల్లెటూళ్ళో మంచి, చెడు ఏది జరిగినా క్షణాల మీద వూరంతా తెలిసి పోతుంది. పొద్దుటే సుశీలమ్మ గారి ఆవు చనిపోయిందని తెలిసి, 'అయ్యో పాపం' అనుకుంటూ పరామర్శకు చుట్టూ చేరారు ఆడంగులు. ఆ ఆవు సుశీలమ్మగారికి బహుప్రాణం. అందులోనూ నెలలు నిండి, కోడె దూడను ఈని, వాతం కమ్మి చనిపోయింది రాత్రికి రాత్రే. లేగదూడ పడుతూ, లేస్తూ గంతులెయ్యడానికి తాపత్రయ పడుతూంటే నిజంగానే కంట తడి పెట్టారు చూడ వచ్చిన అమ్మలక్కలంతా. సుశీలమ్మగారి దుఃఖానికి అవధి లేదు. "ఇరవై ఏళ్ళ క్రిందట మా వాడుగో వాడు రమణ పుట్టినప్పుడు తెచ్చుకున్నాము దీన్ని. పుట్టింటి మంచి. గొడ్డు వచ్చిన వేళ అని అన్నీ బాగానే ఇంట్లో ఈ ఆవు వచ్చాకా. ఒక్కనాడుకూడా దేనికీ కళవళ పడింది లేదు. ఆ ఇనప గజ్జెల తల్లి ఏమంటూ ఇంట్లో అడుగు పెట్టిందో, నెల తిరగ కుండా తల్లి లాంటి అత్తగార్ని పోగొట్టుకున్నాను. ఇప్పుడు ఇన్నాళ్ళూ ప్రాణంగా చూసుకున్న ఆవుకూడా పోయింది. ఇంకా ఈ ఇంటికి ఏం కష్టాలు ముంచుకు రాబోతున్నాయో. . ." ఆవిడ కళ్ళు తుడుచు కుంటూ ముక్కు చీదింది.


"చ, అవేం మాటలే సుశీలా! మధ్యలో అనవసరంగా ఆ పిల్ల నెందుకూ ఆడి పోసుకోవటం. రాసి పెట్టి ఉన్నదానికి మనమేమి చేస్తాం. చాల్లే, బెంగ పడకు. ప్రాప్తముంటే మనకు దక్కుతుంది" వారిలో ఒక వయసు మళ్ళి నావిడ మందలించింది.

గదిలో కూర్చున్న భారతి అత్తగారి మాటలు బాకుల్లా గుండెలో దిగి బాధ పడుతూంది. 'తను ఇంట్లో అడుగు పెట్టడానికీ, ఆవుచావుకూ సంబంధం ఏమిటి?' అత్తగారి మాటలు చెవుల్లో గింగురు మన్నాయి. "నష్ట జాతకురాలట తను. ఆ మాట నిజమేనేమో. లేకపోతే తను వచ్చి మూడు నెలలు కాకుండానే ఇంటికి పెద్ద దిక్కైన ముసలావిడా అత్తగారితోపాటు ఇంటిల్లి పాదికీ ప్రాణప్రదమైన ఆవు చనిపోవటం తను ఈ ఇంట్లో అడుగు పెట్టిన వేళ మంచిది కాదు కాబోలు". భారతి కళ్ళ నుంచి నీళ్ళు జలజలా చెంపల మీదికి జారాయి.

"భారతీ." పిలుస్తూ గదిలో అడుగు పెట్టిన ప్రభాకర్ అది చూశాడు.

"అరే, ఏమి • పిచ్చి. ఈ మూల కూర్చుని ఏడుస్తున్నావా, మంచి పనేలే, వెళ్ళి మొహం కడుక్కో' అనునయంగా కన్నీరు తుడిచాడు. వెక్కి వెక్కి ఏడుస్తూ అతని భుజాల మీద వాలిపోయింది భారతి.

"అది కాదండీ, నేను ఈ ఇంటికి వచ్చాక అప్పుడే ఇదిరెండో. ." సున్నితంగా భారతి నోరు మూశాడు ప్రభాకర్. పొద్దుట నుంచీ తల్లి మాటలు వింటుంటే అతనిలో బాధా వీచిక లేచి పడుతున్నాయి.




"నువ్వు అమ్మ మాటలు పట్టించుకోకూడదు భారతీ. ఆవిడ తీరే అంత. అయినా మా చిన్నతనం నుంచీ ఇన్నాళ్ళూ ఇక్కడే పెరిగిందా ఆవు. ఆ మమకారంతో, బాధలో ఏవేవో మాట్లాడుతుంది. కొన్నాళ్ళు పోతే ఆవిడ కుదుట పడుతుంది. నువ్వు బాధ పడకు" అనునయంగా ఓదార్చాడు.

నీళ్ళొత్తుకుంటూ వెళ్ళిపోతున్న భారతిని చూస్తూ అక్కడే పడక కుర్చీలో వాలాడు ప్రభాకర్. "ఏమి ఆడవాళ్ళు, అనవసరమైన,అర్థంలేనిసెంటిమెంట్లతో తమను తామే బాధించుకుంటా రెందుకో?"

* * *

'సుజా. నువ్వు వ్రాసిన లెటరు అందింది. రోజూ జవాబు వ్రాద్దామనుకుంటూనే అశ్రద్ధ చేశాను. ఎందుకో మన చిన్ననాటి రోజులు గుర్తొస్తున్నాయి తరచూ. అప్పుడెంత అమాయకంగా, ఆనందంగా వుండేవాళ్ళం. మన కాలేజీ రోజులెంత హాయిగా గడిచాయి. ఆ రోజుల్లో కవిత్వమే వూపిరిగా ఉద్వేగాల వరవడిలో కొట్టుకు పోయే వాళ్ళం, ఎన్నెన్నో చర్చించుకునే వాళ్ళం. ఆ ఈ పుస్తకా లన్నీ నా దగ్గరున్నాయి ఇప్పుడుకూడా. ఇప్పు డున్న చూస్తుంటే విపరీతమైన బాధ. ఆ రోజు లన్నీ ముగిసి పోయాయనీ, తిరిగి రావనీ.

నేను ఇక్కడికి వచ్చి అప్పుడే అయిదు నెలలు దాటింది. అత్తవారి ఇంటికి వచ్చే ముందు ఎన్నెన్నో అనుకున్నాను, అందరితోనూ చనువుగా కలిసి పోవాలనీ, మంచి పేరు తెచ్చు కోవాలనీ. కానీ నేను సంపాదించిన పేరేమిటో తెలుసా. నష్ట జాతకురాలు, జ్యేష్ఠాదేవి, ఇనప గజ్జెలతల్లి. . . ఇలాటివే ఇంకా. ఎనభై సంవత్సరాలు దాటిన ముసలావిడ (మా అత్తగారి అత్తగారు) కాలం తీరి వెళ్ళిపోతే అది నా తప్పు. జబ్బు చేసి ఆవు చచ్చిపోతే అది నా పాద మహిమ. మా బావగారబ్బాయి వర్షంలో ఆడుకుని తడిసి పడిసెం జ్వరం పడ్డాడు ఇప్పుడు తగ్గిందనుకో. అయినా అది నేను వచ్చిన వేళా విశేషమే. మా అత్తగారు ప్రతీది నేను ఈ ఇంట్లో అడుగు పెట్టిన వేళా విశేషంతో సమన్వయం

డా॥ పి.వి.కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్ - వైద్యాచార్య)
వివాహము చాలించవలసిన అవసరము లేదు. దురభ్యాస ములవలన కలిగిన నరముల బలహీనత, ముఖ్యార్థములకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు...
రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700
SUVARNA

దేవి పిల్సు
REGD.
వాడండి ముఖ్యంగా ఆలస్యమైన, శ్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు
విశ్వాసనీయముగా మీకు ఉపశమనం కలిగించును
SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mrs ... MADRAS

శ్రీ గోల్డు కవరింగు నగలనే ధరించండి



శ్రీ గోల్డు కవరింగ్ వర్క్సు

ఉచితం ఉచితం !!

# తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వచ్చును. పరీక్షించి మా యందు ఎంత నమ్మకముందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ పొందండి

**LALIT AYURVEDIC PHARMACY (AW)**
**P.O KATRI SARAI (GAYA)**

చేస్తుంది ఇవాళ్ళి వంశంలోనే చూడు. మా మరిది మెడిసిన్‌కి వెళ్ళాలని ఎంట్రెన్సు పరీక్ష వ్రాశాడు. తప్పినట్లు ఇవాళ తెలిసింది. నేను ఈ ఇంటి కోడలిని కావటమే ఈ అనర్థాలన్నిటికీ మూలం కదూ. .''

''భారతీ'' తోడికోడలి పిలుపు విని చేతిలోని పెన్నుమూసేసి బయటికి వచ్చింది. ''అత్తగారి చిన్ననాటి స్నేహితురాలు, తులసమ్మ గారనీ — ఆవిడొచ్చారు. నిన్ను చూస్తారుట. ఒకసారి హాల్లోకి రా.'' అంది జానకి. ప్రశ్నార్థకంగా చూసింది భారతి నన్ను చూడటమేమిటి' అన్నట్లు. అసలు ఆవిడది ఈ వూరే. నువ్వు పెళ్ళయి ఇక్కడికి వచ్చేసరికి ఆవిడ రాజమండ్రిలో పెద్దకొడుకు దగ్గరుంది. ఇవాళొచ్చిందట. ఒకసారి హాల్లోకి వెళ్ళి కన్పించిరా. నేను కాఫీలు కలుపుకొస్తాను'' అంటూ వంటింట్లోకి నడిచింది జానకి.

వంగపండు రంగు చేనేత చీరలో, నుదుట కాసంత బొట్టుతో, వేలు ముడి వేసుకుని పార్వతీ దేవిలా కన్పిస్తున్న తులసమ్మ గార్ని చూస్తూ అప్రయత్నంగానే చేతులు జోడించింది భారతి, నమస్కారమండీ' అంటూ.

''రా రా తల్లీ ఇలా కూర్చో. ఇప్పుడే అను కుంటున్నాము నీ గురించి.'' చిరునవ్వుతో పక్కనే కూర్చో బెట్టిందావిడ.

''ఏం చదివావమ్మా'' యథాలాపంగా అడిగి నట్లు అడిగింది.

బి. ఎ. ప్యాసైనానండీ.'' నెమ్మదిగా జవా బిచ్చింది భారతి.

''ఒసే సుశీలా! నువ్వు అదృష్టవంతురాలివే. చదువుకున్న కోడలు. అయినా ఎంత వినయం. ఎంత అణకువ.అమ్మాయి దీపంలా ఉంది.'' మెచ్చు కుంటున్న తులసమ్మ గారి మాటలకు ముఖం చిట్లించింది సుశీలమ్మగారు.

''ఆ దీపమే, అందుకే ఇల్లంతా ఇంత వెలిగి పోతోంది.

అత్తగారి మాటలకు గతుక్కుమంది భారతి. ఒక నిముషం పాటు నిశ్శబ్దం రాజ్యమేలింది అందరి మధ్యా.

''అమ్మా! భారతికాసిని మంచినీళ్ళు తెచ్చిపెట్టు.'' అన్న మామగారి మాటలకు ప్రాణం లేచి వచ్చినట్టయి లోపలకు నడిచింది భారతి.

నీకు బుద్ధుందా! ఏమిటా మాటలు? ఆపిల్ల బాధపడదూ'' అత్తగారిని మందలిస్తున్న మామగారి మాటలు వినిపించటయి వెనక నుంచి. నిర్లిప్తంగా నవ్వుకుంటున్న భారతిని చూసి ''అయి నయ్యా పిల్ల చూపులు? పెళ్ళికి ముందు ఒక రకం గానూ, పెళ్ళయ్యాక మరో రకం గానూ కొన్నాళ్ళ పాటు చూపులవేవి తప్పవు ఆడ పుటక పుట్టాక! అందులో మా మా నాలిమి మాకెవ్వరికీ చెప్పా పెట్ట కుండా హఠాత్తుగా చేసుకున్నాడు నిన్ను. అంతేక మన బంధుమిత్రులంతా నలుగురూ, పరివార సమేతంగా అంతా ఒక్కసారే కాక పోయినా, వాళ్ళ వీలుని బట్టి ఒక్కరొక్కరే వచ్చి చూసి పోతుం టారు. నువ్వు ఇంకా కొన్నాళ్ళ పాటు ఈ చూపుల బాధ పడాలి తప్పదు.'' నవ్వింది జానకి. నవ్వు తానంగా తను నవ్వి మామ గారికి మంచినీళ్ళు ఇచ్చి తిరిగొచ్చింది.

''అయితే మొండిముఖానివి, కుదురుకుని చేసుకున్న పిల్ల కాదన్న మాట!'' తులసమ్మ గారి కంఠంలో ఆశ్చర్యం విన్పించింది. వంటింట్లో ఉన్న తోడికోడళ్ళిద్దరికీ.

''ఏమనుకోకు! అలా అంటే ఈ గోలంతా ఎందుకు?'' దిగులుగా ధ్వనించింది సుశీలమ్మ గారి స్వరం. అసలు ఈవిడ మా వాడికి స్నేహితురాలి చెల్లెలుట. మన ప్రభు వాళ్ళూర్లో ఎమ్. కాం చదివేటప్పుడు, అంటే వాళ్ళు గెళ్ళ కిందట వీళ్ళ ఇంట్లో రూమ్ తీసుకుని ఉన్నాడులే కొన్నాళ్ళు. ఆ చనువు కొద్దీ ఈవిడకు ఏదో సంబంధం కుదిరి, వాళ్ళు పెళ్ళి శుభలేఖ పంపిస్తే — పెళ్ళి చూసి వస్తానంటూ వెళ్ళాడు వీడు. తీరా చేసి పెళ్ళి రేపనగా — ఆ పెళ్ళి కొడుకుకు ఆక్సిడెంటై ప్రాణం పోయిందట.''

''రామ రామ'' అంటున్న తులసమ్మగారు బాధ పడింది.

''ఎలా పోయాడని అడుగవేం! మన పెళ్ళి వారు విడిదిలో దిగాక పెళ్ళికొడుకు — బావ గారింకా రాలేదని, స్వయంగా తీసుకొస్తానని చెప్పి ఎవరో స్నేహితుడితో స్కూటరు మీద వెళ్ళాడుట.. ఆతగాని బావగారు వాళ్ళూర్లోనే కాలేజీలో లెక్చరరుట. పెళ్ళి ఈ వూళ్ళోనే కదా, అవాళ్టికి విడిదిలో కలుసు కుంటామని పెళ్ళాన్ని మాత్రం పుట్టింటికి పంపించా డట. ఇతనింకా రాలేదని స్కూటర్ మీద వెళ్ళిన పెళ్ళికొడుకు ఎదురుగా వస్తున్న టాక్సీని తప్పుకో బోయి, వేగంగా వెనక నుంచి వస్తున్న లారీ గుద్దెయ్యటంతో అక్కడికక్కడే మరణించాడట. ఆ లారీ డ్రైవరు తప్ప తాగి రాంగ్ సైడులో వచ్చాడని వాణ్ణి అరెస్టు చేశారనుకో. ఎంత వస్తే జాతకు రాలు కాకపోతే పీటల మీద పెళ్ళికొడుకు దుర్మరణం పాలవుతాడు?''

సుశీలమ్మగారి మాటలను ఖండించింది. తుల సమ్మగారు ''ఆతగాని రాత బాగుండాలి బాబూ, ఈ పిల్లేం చేస్తుంది?'' అంటూ.

''సరి ఇంతకీ మన ప్రభాకరం ముందుకొచ్చా డన్నమాట. తనను చేసుకుంట ''నని'' మెచ్చుకుంది ప్రభాకర్ని.

''మరే తల్లీ తండ్రీ ఎవరం దగ్గర లేకుండా పుస్తెకట్టేసి తీసుకొచ్చాడు'' ఆమె ఆనందంగా దేనికో అర్థమైంది తులసమ్మ గారికి.

''పెళ్ళయితేనేం, తరవాత వాళ్ళు మీకు జరప వలసిన లాంఛనాలు వగైరా జరిపే ఉంటారు. ఇంతకీ ప్రభాకరం మంచి పని చేశాడు.ఒక ఆడపిల్ల జీవితం అపనిందల పాలు కాకుండా కాపాడేడు.''

''వాళ్ళేనే తులసీ, ఆ పిల్లను కాపాడాడేమో గానీ ఆవిడ గారు ఈ గడపలో అడుగు పెట్టిన దగ్గ ర్నుంచీ క్షణ క్షణం చస్తున్నాము.''

సుశీలమ్మగారి మాటలు పూర్తి కాకుండా అడ్డు కున్నారు రాఘవయ్యగారు. ''భారతీ! భగవద్గీత ఇలా తీసుకురా తల్లీ'' అంటూ కేక వేశారు.

తులసమ్మగారి వైపు తిరిగి ''వదినగారూ! వీరు అసహ్యించుకుని మాటిమాటికీ సరిగా అర్థం చేసుకున్నారు. మంచి వినయం, అణకువ గల పిల్ల అని. అది అక్షరాలా నిజం. అన్నట్లు మా కోడలు భగవద్గీత ఎంత శ్రావ్యంగా చదువుతుందో తెలుసా.

భారతి వచ్చిన దగ్గర్నించీ నేను చదవటం మానేశాను. తను చదువుతూంటే వినటమే."

అత్తగారి మాటలు ములుకుల్లా చెవిని పొడుస్తుంటే తనలో తనే మథన పడుతున్న భారతి మామగారి పిలుపుకు సర్దుకుని ఇవతలికి వచ్చింది. ఒకసారి తులసమ్మగారి వంక సంకోచంగా చూసి చాపపైన ఒక చివరగా కూర్చుని పుస్తకం తెరిచింది.

"ఓం పార్థాయ ప్రతిబోధితాం ..." అంటూ ప్రార్థన శ్లోకం చదివి "ఎక్కడి నుంచి మొదలు పెట్టమంటారు మామయ్యా?" అని అడిగింది.

"నిన్న పద్నాలుగో అధ్యాయం చదివావు గదమ్మా. తరవాతది 'పురుషోత్తమ ప్రాప్తియోగం' చదువు ఇవాళ" ప్రసన్నంగా చెప్పారు రాఘవయ్యగారు.

"నిర్మానమోహా జిత సంగదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్త కామాః
ద్వంద్వైర్విముక్తాః సుఖ దుఃఖ సంజ్ఞైః
గచ్ఛంత్య మూఢాః పదమవ్యయం తత్."

—"అహంకార భ్రాంతులు లేక భోగాసక్తిని విడచి, బ్రహ్మజ్ఞాన నిష్ఠతో కామరహితులై సుఖ దుఃఖాది ద్వంద్వముల నతిక్రమించిన విజ్ఞులు నాశ రహితమైన ఆ పరమ పదము నధిష్ఠింతురు."

గీత చదువుతున్నంతసేపూ ఒక రకమైన తన్మయత ననుభవించింది భారతి. కల్లోల సాగరంలా ఉన్న ఆమె మనసు చిత్రంగా శాంతించి, నిర్మల మందాకినీ ప్రవాహంలా అనిర్వచనీయమైన సుఖానుభూతికి లోనైంది. ఆ భావలహరిలో తేలిపోతూనే గీతా పారాయణం ముగించి గదిలోకి వచ్చింది. స్నేహితురాలికి వ్రాస్తూ వదిలేసిన కాగితం టేబిల్ మీద గాలికి రెపరెపలాడుతూ తన అజ్ఞానాన్ని పరిహసిస్తున్నట్లుగా అన్పించి సిగ్గుపడింది భారతి. ఆ కాగితం చేతిలోకి తీసుకుని ముక్కలుగా చించి బైట పారేసి తేలిగ్గా నిట్టూర్చింది. 'జీవితం ఇంతే! సుఖ దుఃఖాల మేళవింపు. ఎవరి బ్రతుకులో చూసినా రవ్వంతైనా విషాదం తొంగిచూస్తుంది. దీనికి క్రుంగిపోవటమూ, మరొకరికి చెప్పుకుని సానుభూతి కోరటమూ ఎంత హాస్యాస్పదం!'

■

"భారతీ! కొంచెం హార్లిక్స్ త్రాగుతావా?" తోడికోడలు మాట విని కళ్ళు విప్పింది భారతి.

"వద్దక్కా. ఏం త్రాగాలని లేదు. నోరు చేదుగా ఉంది."

"జ్వరంలో అలాగే ఉంటుంది. ఏం తీసుకోక పోతే నీరసం వస్తుంది. ఈ కొంచెం త్రాగి పడుకో" భారతిని లేపి గ్లాసు చేతికందించింది జానకి.

"పాపం అత్తగారెంతో బాధపడుతున్నారు. అయినా ఆవిడ మాట తీరే అంత. ప్రతీ దాన్ని చాదస్తంగా ఆలోచిస్తారు. మనం పట్టించుకోవడం మానెయ్యాలి."

ప్రక్క సర్దుతూ "రెండు రోజుల్నుంచీ జ్వరంలో నీ కలవరింతలు వింటూ ఆవిడ ఒకటే కన్నీరు పెట్టుకోవటం. తన మాటలకు బాధపడి నువ్వు మంచ మెక్కావని."

జానకి మాటలకు "నేను కలవరించానా?" విస్మయంగా చూసింది భారతి.

"నువ్వుకాక నేనా? నేనైతే 'మహమ్మారిని, శనిగ్రహాన్ని, నిలువునా కొంపలు కూల్చే రాక్షసిని'— ఇలాటివన్నీ ఎందుకు కలవరిస్తావు?" పరిహాసంగా అన్న జానకి అంతలోనే గంభీరంగా మారింది.


"చూడు భారతీ! మీ బావ గారు కూడా ఎంతో బాధపడుతున్నారు. తనకు దెబ్బలు తగలటం వల్లనే అత్తగారు నిన్న అంతేసి మాట లన్నారని. వారికి తగిలినవి చాలా స్వల్పమైన గాయాలు. అంత చిన్న వాటికి ఆఫీసు మానటమేమిటని ఒక్క రోజైనా సెలవు పెట్టకుండా వెళ్ళి వస్తున్నారు. మరి నువ్వేమో దిగులుతో నాలుగు రోజులుగా మంచాని కంటుకు పోయావు."

తోడికోడలి మాటలకు శుష్కహాసం చేసింది భారతి. "నాకేం దిగులులే దక్కా."

"అలా అంటే చాలదు. త్వరగా కోలుకుని నీ మాట రుజువు చేసుకో" చిన్నగా నవ్వింది జానకి.

"అయినా ఇంకెన్నాళ్ళు? ఇవాళో ఇక్కడి బాంక్‌లో రిలీవ్ అవుతున్నానని ప్రభు చెప్పాడు. ఎల్లుండి హైద్రాబాద్‌లో జాయినవ్వాలిట. పది పదిహేను రోజుల్లో ఇల్లు చూసుకుని తీసుకెళ్ళిపోతాడు నిన్ను. అప్పుడింక అమ్మాయి గారికి మేమెవరం గుర్తే ఉండము" పరిహాసం చేస్తూ ఖాళీగ్లాసు తీసుకుని వెళ్ళిపోయింది జానకి. ఆమె వెళ్ళిన దిక్కే చూస్తూ పడుకుంది భారతి.

నాలుగు రోజుల క్రిందట బావగారు ఆఫీసునుంచి తిరిగి వస్తూ ఎవరో చిన్నపాప రోడ్డు దాటుతూ



పూలో సుమ్మ ష

చిత్రం — కె. శివరామకృష్ణ ప్రసాద్ (నర్సపట్నం)

ప్రమాదవశాత్తూ టాక్సీ కింద పడబోతూంటే రక్షించబోయి గాయపడ్డ సంఘటన గుర్తు వచ్చిందామెకు. ఆ టాక్సీ డ్రైవరు వెంటనే అదే టాక్సీలో హాస్పిటల్‌కు తీసుకెళ్ళి కట్లు కట్టించి తీసుకొచ్చాడు. పెద్దకొడుక్కు తగిలిన దెబ్బలేమంత ప్రమాదకరమైనవి కావని తెలిసినా అత్తగారు శోకాలు పెడుతూ "ఈ మహాతల్లి ఇంట్లో అడుగుపెట్టినప్పుడే అనుకున్నాను నష్టజాతకురాలని. పచ్చినప్పటి మంచి ఇంట్లో అన్నీ అరిష్టాలే. జ్యేష్టాదేవినెత్తి మీదుండగా విపత్తులు ఎలా తప్పుతాయి? మహమ్మారితల్లి ఇప్పుడు నీ కళ్ళు చల్లగా ఉన్నాయా? ఇంట్లో అందర్నీ ఏదోరకంగా పీడిస్తే గానీ సంతృప్తిపడవు కాబోలు" — ఇలా తనను నోటికొచ్చినట్లు శాపనార్థాలు పెట్టడం గుర్తొచ్చి మనసు బరువెక్కింది.

తగిలిన చోటే మళ్ళీ మళ్ళీ దెబ్బ తగులుతూంటే —మానసికంగా నరకం చవిచూసింది తను. అయినా ఇంకెన్నాళ్ళూ? రెండు మూడు వారాల్లో హైదరాబాద్ వెళ్ళిపోతుంది. ఇప్పటి బాధా పూరితమైన తన అనుభవాలు అప్పుడు కేవలం కలగా, జ్ఞాపకంగా మాత్రం మిగిలిపోతాయి. భవిష్యత్తుపై ఆశ మనసును మురిపిస్తుంటే కళ్ళు మూసుకుని నిద్రకు ఒరిగింది భారతి.

*　　*　　*

"కంగ్రాచ్యులేషన్స్ ప్రభ గారూ!" డాక్టర్ ఇందిరాదేవి చెప్పిన సంగతి వింటూనే సంతోషంతో అభినందించిన భారతిని ఆప్యాయంగా చూసింది యజ్ఞప్రభ. డాక్టర్ దగ్గర సెలవు తీసుకుని బయటకు వచ్చి ఆటో ఎక్కారిద్దరు. కమల్ టాకీస్ దాటి, చాదర్‌ఘాట్ మీదుగా మలక్‌పేట వైపు దూసుకుపోతోంది ఆటో. సీట్లో వెనక్కి చేరగిలబడి వెలుపలికి చూస్తూంది భారతి.

"తను హైదరాబాద్ వచ్చి అప్పుడే నెల కావస్తూంది. ఇక్కడ కాలం ఎంత త్వరగా పరుగెడుతూంది? ఈ నగరంలో మనుష్యులకు పక్కవాళ్ళ గతంతోనూ, వాళ్ళ బాధలతోనూ పని లేదు. ఎవరి ధోరణి వాళ్ళదే. తను కూడా ఈ వాతావరణానికి త్వరగానే అలవాటు పడిపోయింది. తను ఇంటి వారి కోడలు యజ్ఞప్రభ గారి పుణ్యమాలని ఆవిడతో మహిళా మండలి తరఫున రకరకాల వ్యాసంగాలతో పరిచయం కల్గించుకుంది. పెళ్ళి కాక ముందు కాలేజీలో ఎంత చురుగ్గా ఉత్సాహంగా ఉండేదో ఇప్పుడు అంతకంటె ఎక్కువ ఛైతన్యంతో రకరకాల సాంఘిక కార్యకలాపాల్లో పాల్గొంటూంది. ఇక్కడ అందరిలోనూ తనకున్న పేరు నష్టజాతకురాలు, శని దేవత వంటివి కావు. మహిళా మండలి మెంబర్లు' పరిచయస్తులు తమ ఇంటికి వచ్చినప్పుడు అవే మాటలు గర్తొచ్చాయి భారతికి. "ఆ డోర్ కర్టెన్ మీరే కుట్టారా? ఎంతబాగుందో సిందీ కుట్లు కదూ నేను నేర్చుకుందామని ప్రైచేసినా చేతకాలేదు."

"ఆ స్ప్రే పెయింటింగ్ చాలా బాగుంది. అయితే మీరు ఆర్టిస్టు కూడా నన్నమాట."

"వైర్ బ్యాగులు, పూసలబొమ్మలు. ఊహ్,

మీరు గ్రాడ్యుయేట్ అయి ఉండీ ఇవన్నీ ఎలా నేర్చుకున్నారు. బి.ఏ. డిగ్రీ తీసుకుని ఇంకా సంవత్సరం అయినా కాలేదు గదా? అటు చదువు ఇటు ఇన్ని వ్యాసంగాలా..."

"అగథాక్రిస్టీ" ది మౌన్‌ట్రాప్ మొపాసా చిన్నకథలు... ఇంట్లో కూడా బుల్లి లైబ్రరీనా! తెలుగులో నవలలు అక్కర్లేదు. కవితా సంపుటాలే ఇష్టమా మీకు? అవునూ ఇన్ని పుస్తకాలు ఎప్పుడు చదువుతారు?" తను ఇల్లు చూసిన నాడు తను అన్న ఆ మాటలు గుర్తు వచ్చి భారతి పెదిమలపై చిరునవ్వు విరిసింది.

"అమ్మాయ్ కూర్చునే కలలు కంటున్నావు దిగి ఇంట్లోకి రావా ఏమిటి?" యజ్ఞప్రభ గారి నవ్వు విని తడబడుతూ ఆటో దిగింది. భారతి. మీటర్ చూసి చార్జీ చెల్లించి లోపలికి నడిచిందావిడ. తను వాటాకేసి వెళ్ళబోతున్న భారతిని "అప్పుడే ఏం తొందర? ఇంకా మీ ఆయన వచ్చేవేళ కాలేదుగా కూర్చో చెబుదువు గానీ" అంటూ వారించి చెయ్యి పట్టుకుని సోఫాలో కూర్చోబెట్టింది. లోపలికి వెళ్ళి ఫ్లాస్కులో నించి కాఫీ రెండు కప్పులలో పోసి ఒకటి భారతి కిస్తూ "భారతి నా పెళ్ళయి ఎన్నేళ్ళయిందో చెప్పగలవా" అని అడిగింది చిరునవ్వుతో.

"ఇదేం ప్రశ్న" అన్నట్లు చూసింది భారతి. "మూడు నాలుగేళ్ళు అయి ఉండొచ్చు" అంది.

"పొరపాటు పడ్డావు పదిహేనేళ్ళు అయింది" ఆమె ముఖంలో అదే చిరునవ్వు.

ఉలిక్కిపడింది భారతి. "నిజంగా" — నమ్మలేనట్లు చూసింది.

పొడవుకు తగ్గ లావుతో పెద్ద కళ్ళు ఆకర్షణీయంగా ఇంకా పెళ్ళి కాని అమ్మాయిలా కన్పించే ఈవిడకు వివాహమై పదిహేనేళ్ళు! భారతి కళ్ళు అపనమ్మకంగా చలించాయి.

"నువ్వు నమ్మటం లేదు గదూ! నాకు మనస్సులో నలుగురు పిల్లలుంటే నమ్మేదానివి. పెళ్ళయి పదేళ్ళన్నా ఇన్నాళ్ళూ పిల్లల కోసం ఎంత కలవరించానో తెలుసా. పెళ్ళయిన మొదటి రెండు మూడేళ్ళవరకు పిల్లల కోసం అంత బాధ పడక పోయినా తరవాత పిల్లలపట్ల తపన పెరిగింది. ఎందరు డాక్టర్లను కన్సల్ట్ చేశానో! డి అండ్ సి ఆపరేషన్ చేయించుకుని మూడేళ్ళయింది. ఇన్నాళ్ళకు తల్లిని కాబోతున్నాను. నాకెంత ఆనందంగా ఉందో తెలుసా!" ఆమె కంఠం ఉద్వేగంతో వణికింది. కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. భారతికి కూడా కళ్ళు చెమ్మగిల్లాయి. కళ్ళు అద్దుకుంటూ క్షణం ఆగి అంది యజ్ఞప్రభ. "ఇన్నాళ్ళూ ఈ గొడ్రాలి దగ్గర ఉండలేక

అహో - నా అందం



ఇంకో కొడుకు దగ్గర కెళ్ళి పోయారు మా అత్తగారు ఈ సంగతి వినివస్తానే ఏమంటారో తెలుసా!"

భారతి వంక చిలిపిగా చూస్తూ అందావిడ. "ఈ భారతీదేవి మన ఇంట్లో అడుగు పెట్టిన వేళా విశేషం. . ." ఆవిడ మాటలు పూర్తి కాకుండానే చటుక్కున లేచింది భారతి. మనిషి నిలువెల్లా వణికి పోతూంది. ముఖమంతా స్వేద బిందువులు అలుముకున్నాయి. "ప్లీజ్, ఏమనుకోకండి. కొంచెం తల నొప్పిగా ఉంది. మళ్ళీ వస్తాను జవాబు కోసం ఆగకుండా, తన వాటా తలుపు తీసి మంచం మీద వాలిపోయింది భారతి. "వేళా విశేషం. ఈ మాట తనను జీవితాంతమూ వదలదా ఇక?"

* * *

"ఇవాళ మా రిజల్ట్స్ తెలిశాయి సాయంకాలం బ్యాంక్ నుంచి రాగానే భారతి ఇచ్చిన కాఫీ అందుకుంటూ అన్నాడు ప్రభాకర్. భారతి గుండె దడదడలాడింది "పాసయ్యారా? — సూటిగా అతని వంక చూడలేక, చేతిలోని కప్పు పై దృష్టి నిలిపింది.

"నెమ్మదిగా అడుగుతావా! రికార్డ్ బ్రేక్ చేశానోయ్, ఫస్ట్ సిట్టింగ్‌లో ఐదు పేపర్లకు మూడు పాస్ అయ్యాను. మా వాళ్ళు అంతా, ఐ మీన్ మా బ్యాంక్ వాళ్ళన్నమాట ఒక్క పేపరు మాత్రం ప్యాసయ్యారు, కొందరు రెండు పేపర్లు మరి కొందరు ఒక్క పేపరు మాత్రం పాసయ్యారు. రూల్స్ ప్రకారం ఒక్క సబ్జెక్టే ప్యాసైన వారు, తిరిగి దానికికూడా కట్టాలి మళ్ళీ నాలుగేళ్ళుగా మా

బ్యాంకులో ఇలా ఒక్కసారిగా మూడు పేపర్లు ప్యాసైన వాళ్ళు లేరు. ఇన్నాళ్ళకు నేను తప్ప" అతను గర్వంగా చెప్తుంటే ఆమె కళ్ళప్పగించి చూస్తూంది సంతోషంగా. మనసు ఏవేవో రాగరస తరంగాలలో తేలిపోతూ ఆనంద నన విహారం చేస్తూంది.

"బిర్లా టెంపుల్‌కి వెళదాం. త్వరగా తయారవు. అన్నట్లు నేను ఒక్కసారే ఇలా మూడు సబ్జెక్టులు ప్యాసవటం మీద మా కొలీగ్స్ అభిప్రాయం ఏమిటో తెలుసా. అది శ్రీమతిగారి అదృష్టరేఖ ప్రభావం."

"అదేమిటి?" మ్లానమైంది భారతి ముఖం.

"అర్థం కాలేదూ. తమరు నా జీవితంలో ప్రవేశించిన వేళా విశేషం" కొంటెగా నవ్వాడు ప్రభాకర్.

"వద్దు, వేళా విశేషం, పాద మహిమ ఇలాంటి మాటలు మీరు అనొద్దు". చప్పున లేచి అతని ముందు నేలపైన కూలబడి, అతని ఒడిలో తల పెట్టుకుంది. "ఒకప్పుడు కొన్ని కొన్ని చెడు సంఘటనలు జరిగినప్పుడు అవి నా రాక వల్ల కలిగిన అనర్థాలే అని ఎవరైనా అంటే ఎంతో బాధ పడేదాన్ని. వాటికీ, నా రాకకూ సంబంధం ఉందని మనస్ఫూర్తిగా ఒప్పుకోలేకపోయాను. అటువంటప్పుడు ఇలాంటి శుభాలకు మాత్రం నేనే కారణం ఎలా అవుతాను? మీరు కష్టపడి చదివారు కనుక, ప్యాసయ్యారు. మీరు చదవక పోయి ఉంటే కేవలం నా రాకవల్ల ప్యాసై ఉండేవారా? రేపు మీకు ప్రమోషన్ రావటం ఏమైనా లేట్ అయితే అందుకు నేనే కారణం అంటారేమో." బాధ ధ్వనించింది.

ఆమె కంఠంలో అర్థం చేసుకున్న అతని మనసు సానుభూతితో నిండింది.

మృదువుగా ఆమె తల నిమురుతూ "పిచ్చి పిల్లా." అని నవ్వాడు.

"ఇంత సెంటిమెంటల్‌గా ఆలోచిస్తే ఎలా ఇప్పుడు నువ్వు అన్నావే, ఒకప్పటి మంచి, చెడు సంఘటనలకు నువ్వు కారణం కాదని. మనస్ఫూర్తిగా నువ్వు ఆ మాట అంటే ఇలా బాధ పడవు". ఆమె ముఖం పైకెత్తి కళ్ళలోకి చూస్తూ గంభీరంగా అన్నాడు ప్రభాకర్. "సుఖ దుఃఖాలూ, మంచీ చెడులూ అన్నీ మనం కలిసి అనుభవించాలి. వీటిని ఏ ఒక్కరమూ ఒంటరిగా భరించనవద్దు. ఏదీ, ఇంకా దిగులేనా? నవ్వు నవ్వాలి మరి". తడి కళ్ళు మిల మిల లాడుతుండగా అతని చూపుల్లో చూపులు కలుపుతూ మెల్లిగా నవ్వేసింది భారతి.

పసిపాప నవ్వులా, స్వచ్ఛంగా, నిర్మలంగా విరిసిన ఆ నవ్వులో తేట తేరిన ఆమె హృదయం ప్రకటితం కాగా, సంతృప్తిగా నిట్టూర్చాడు ప్రభాకర్. *



